


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 18 డిసెంబర్ 2025 5 పేజీలు



# మూడవ దశలో పోలింగ్ ప్రశాంతం

## - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోమూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో బాన్సువాడ నియో జకవర్గంలోనీ 8 మండలాలు అయిన బాన్సు వాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు .ఈ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలం దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోంగ్లి మండలం మాదన్ హిప్పార్గ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల , డోంగ్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలిం చారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యా లను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పోలింగ్ ప్రక్రియ పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా నిర్వహించే ందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా (మిగతా 2లో)







## నిజామాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన

# గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

## - పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాం తంగా ముగిసింది. మూడు విడతల లోనూ ఎన్నికలు సజావుగా కొనసాగా యని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 23.35 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 54.69 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు.కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, (మిగతా 2లో)



## ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు , పోలింగ్ సరళిని పరిశీలించిన

# పోలీస్ కమీషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆర్మూర్ డివిజన్ పరిధిలో నందిపేట్ , బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పోలింగ్ కేంద్రాలను మూడవ విడుత ఎన్నికల నేప థ్యంలో బందోబస్తు ఏర్పాట్లు , పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్. మూడవ విడత ఎన్నికలలో భాగంగా నందిపేట్ , బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్ ( గోవింద్‌పేట్ ) మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రలను సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఆయా పోలింగ్ (మిగతా 2లో)



## పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన

# సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**

ఇటీవల జరిగిన మొదటి రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మల్లారం గ్రామ సర్పంచ్ అన్నంగోపి, అదేవిధంగా గ్రామ వార్డ్ సభ్యు లు విజయం సాధించడంతో బుధవారం జిల్లా కేంద్రంలోని డి.ఎస్.ఎన్ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించారు. అదేవిదంగా బాన్సువాడ నియోజకవర్గం మోస్రా గ్రామ సర్పంచ్ గా బిజెపి పార్టీ బలపరిచిన గుత్పే భూపాల్ రెడ్డి గ్రామ సర్పంచిగా విజయం సాధించారు. దీంతో ఆయనను కూడా అర్బన్ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి,(మిగతా 2లో)





## ప్రశాంతంగా కొనసాగిన మూడవ విడత

# గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

## - విజయోత్సవ ర్యాలీలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా కోనాపూర్, హమ్మాజీపేట్, ఇబ్రహీంపేట్, దేశాయిపేట, దామరంచ, బీర్కూరు, బైరాపూర్, డోంగ్లి, మేనూరు మద్నూర్, పెద్ద ఏడ్గి, పెద్ద ఘుల్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, (మిగతా 2లో)

## కాంగ్రెస్‌లో చేరిన మహాత్మానగర్, చింతగుట్ట సర్పంచులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, శంకరపట్నం మండలం చింతగుట్ట సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో విడుత పంచాయతీ ఎన్నికల్లో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నాల సంపత్ బీఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందారు. అయితే ఆయన రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో పని చేయాలనే తలంపుతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామ సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, పార్టీ నాయకులు కర్క అనంతరెడ్డి, గంగుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి రాగా, చంద్రశేఖర్ రెడ్డికి ఎమ్మెల్యేను డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు.

## ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్‌కి ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోటలో ప్రముఖ న్యాయవాది హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు సామాజికవేత్త బెజ్జంకి శ్రీకాంత్ ఆఫీసులోకి ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కొమురవెల్లి శివకృష్ణ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాకేష్ శర్మ ఆశీర్వచనం ఇచ్చి హిందూ ధర్మానికి రక్షకుడిగా ఉండాలని ఆశీర్వదించారు.అదేవిధంగా పరమ పవిత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి మహా ప్రసాదాన్ని కూడా శ్రీకాంత్‌కి అందజేశారు.

## మహాత్మానగర్ తాజా సర్పంచ్ పొన్నాల సంపత్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపురం మండలం మహాత్మానగర్ గ్రామానికి చెందిన తాజా సర్పంచ్ పొన్నాల సంపత్ మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనకు స్వాగతం పలికారు.

## సహజనటి జయసుధ 67వ పుట్టినరోజు వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన సినీ, మీడియా ప్రముఖులు**

**సూర్య కరీంనగర్**



సహజనటి జయసుధ 67వ పుట్టినరోజు సందర్భంగా ఫిల్మ్ క్రిటిక్, సీనియర్ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర, హైదరాబాద్ ఆర్‌టిఏ మెంబర్, కేంద్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు సురేష్ లాల్‌తో కలిసి ఆమె కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవిచంద్ర రచిస్తున్న జయసుధ జీవిత చరిత్ర గ్రంథం (బయోగ్రఫీ బుక్) గురించి ప్రత్యేకంగా చర్చించారు. అలాగే నేటి రాజకీయ పరిస్థితులు, సినిమా రంగంలోని మార్పులపై కొంతసేపు స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ లాల్‌తో పాటు ప్రవీణ్ నెతికార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

**సూర్య రెంజల్**



హెచ్ఐవి హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్‌పై శిక్షణ ఇవ్వడం జరిగినది వైద్యాధికారి డా. సహిస్త ఫిర్దోసే అన్నారు. బుధవారం ఆరోగ్య కార్యకర్తలకు, ఆశ కార్యకర్తలకు ప్రత్యేక రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజశ్రీ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...త్వరలో 3నెలల ప్రత్యేక క్యాంపియన్ ఏర్పాటు చేసి 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు HIV వాక్సిన్ ఉచితంగా అందజేస్తున్నట్లు డా సహిస్త ఫిర్దోసే తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకర్యకర్తలు రెంజల్ మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే చేసి 14 సంవత్సరాల బాలికల లిస్ట్ అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కరిపే రవీందర్, సూపర్వైజర్ మాలంబి,ఎంపిహెచ్చి డా ప్రమోదిత, ఉజ్మా, ఫార్మసిస్ట్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి,ఎంపీపీ స్థానాలను ఎస్సీ,ఎస్టీలకు కేటాయించాలి

**సూర్య రెంజల్**



రెంజల్ మండల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు ఎస్సి, ఎస్టీలకు రిజర్వేషన్లు కేటాయించాలని ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి డిమాండ్ చేశారు. బుధవారం రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కమలాకర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...నిజామాబాదు జిల్లా బోధన్ నియోజకవర్గం పరిధిలోని రెంజల్ మండలం ఏర్పడి నేటికీ సుమారు 40 ఏళ్ళు కావస్తున్న నాటి నుండి నేటి వరకు జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను ఎస్సీ, ఎస్టీలకు గానీ రిజర్వు చేయకపోవడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.జనాభా ప్రకారం చూసుకున్న రెంజల్ మండలం లో ఎస్సీ, ఎస్టీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అవకాశం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత రిజర్వేషన్స్ రొటేషన్ ప్రకారం కల్పిస్తున్నాప్పటికీ రెంజల్ స్థానాన్ని జనరల్ కేటాయించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్త చేశారు.జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాన్ని ఎస్సీ ఎస్సీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దళిత, బహుజన, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చెప్పడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాందరే రాములు, రాము, సందీప్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెన్షనర్ దినోత్సవం

**సూర్య కరీంనగర్**

పెన్షనర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ I లక్ష్మీకిరణ్ హాజరుకాగా, విశిష్ట అతిథులుగా మహేశ్వర్ ఆర్డీఓ, పెన్షనర్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య, దారం శ్రీనివాస్ రెడ్డి (టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు), టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.అలాగే జిల్లా పెన్షనర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎలాదసరి లింగయ్య, కాళిచరణ్, కిరణ్ కుమార్, హర్మిందర్ సింగ్, రాజేష్ భరద్వాజ, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి హమీద్, సుద్దాల రాజయ్య, జిల్లా పెన్షనర్స్ ఆర్థిక కార్యదర్శి రాజారాం, ఉపాధ్యక్షులు ఆది రెడ్డి, లక్ష్మీరాజం, నరసింహ చారి, మోహన్ రెడ్డి, విశ్వనాథం, మక్సూద్ మీర్జా, సత్తయ్య, లక్ష్మీ, నర్సయ్య, దయాకర్ రావు, సుధాకర్, భగవాన్ రెడ్డి, నాగేంద్రమ్మ, నాయిని అంజన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి విభాగం నుంచి ఇద్దరు చొప్పున ఎంపికైన 60 మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి సుమారు 1200 మంది పెన్షనర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.చాణ క్యన్  రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు.డిసెంబర్ 15 న కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 14 బాలుర బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఎం.చా ణక్యన్ 32-34 కిలోల విభాగంలో బంగారు పథకం సాధించి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనాడు.  హన్మకొండ పట్టణం లోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్‌లో డిసెంబర్ 18 నుండి 25 వరకు తేదీలో నిర్వహించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు.

## అయ్యప్ప ఆలయానికి కిలో వెండి విరాళం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప ఆలయానికి లింగంపేట గౌడ సంఘం కులస్తులు బుధువారం కిలో వెండిని విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ధర్మకర్త రవీందర్ గౌడ్ తెలిపారు.వచ్చే సంవత్సరం 2026 ఎప్రిల్ 2న గుడి ప్రారంభోత్సవం ప్రాణ ప్రతిష్ట ఉన్నందున వీటిని అందజేసినట్లు గౌడ కులస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**






కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24, 2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలి


**సూర్య- బిక్కనూర్**



మండలంలోని గుర్జకుంట గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సర్పంచ్ సామ సంతోష్ రెడ్డి వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రజలు మరోసారి సర్పంచ్ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారని, గ్రామాల అభివృద్ధికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందన్నారు. అనంతరం సర్పంచ్‌తో పాటు గెలుపొందిన వార్డు సభ్యులను సన్మానించారు.

## కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణను సన్మానించిన దళిత కళ్యాణ్ సమితి

**సూర్య ఇందూరు**



కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడిగా ఎన్నికైన బొబ్బిలి రామకృష్ణను బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత కళ్యాణ్ సమితికి చెందిన 13 మంది శాఖల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లా దళిత కళ్యాణ్ సమితి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న బుధవారం కాంగ్రెస్ భవన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ కు శాలువ పూలబోకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నగరంలోని ఆయా శాఖల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు దౌలత్ చక్రి,ప్రధాన కార్యదర్శి రాంచందర్ గైక్వాడ్, నగర అధ్యక్షులు నవీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్, రాహుల్ వాగుమారే, కల్పనా బాయ్, జయశ్రీ,శ్రీరామ్, ఆనంద కుమారే, అశోక్ రాజేందర్, అజయ్,శివాజీ దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# పోక్స్ చట్టాల పై విద్యార్థినులకు అవగాహన సదస్సు...!

### - కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యదర్శి టి నాగరాణి

**సూర్య ఎల్లారెడ్డి**

పోక్స్ చట్టం, బాలల హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాలు మొదలగు చట్టాల గురించి అవగాహన కల్పించిన,తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు,బుధవారం కామారెడ్డి జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో, కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యదర్శి టి నాగరాణి ముఖ్య అతిథిగా,పాల్గొని, కస్తూర్బా గాంధీ,బాలికల పాఠశాలలోని విద్యార్థులకు పోక్స్ చట్టం, బాలల హక్కు చట్టం,



విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాలు మొదలగు చట్టాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం,కస్తూరిబా గాంధీ,బాలికల పాఠశాలలోని విద్యార్థుల,వసతి గృహంలో ఎల్లారెడ్డి నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పాఠశాలలో ఉన్న పిల్లల యొక్క వంటగదిని, స్నానపు గదులు, నిద్రించే చోట్లు తనిఖీ చేసారు అనంతరం. పిల్లల యొక్క ఇతర అవసరాలను తెలుసుకొని తద్వారా వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అధికార న్యాయ సంస్థ అధికారిని ఎం సుష్మ, కస్తూరిబాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ మండల పోలింగ్ శాతం75.84 శాతం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని పంచాయతీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 75. 84% పోలైనట్లు మండల అభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు ఉదయం నుండి ఒంటిగంట వరకు ఓటు వేసే సమయం కావడంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు అని తెలిపారు అన్ని గ్రామాలలో ప్రశాంతంగా ఓటింగ్ ముగిసినట్లు తెలిపారు ఆయా గ్రామాలలో ఎన్నికైన సర్పంచులకు వార్డు సభ్యులకు గెలుపు పాత్రలను ఎన్నికల అధికారులు అందజేసినట్లు ఆయన తెలిపారు గ్రామాల వారీగా పోలింగ్ శాతం తీసుకున్నట్లయితే ప్రతి గ్రామంలోని 80 శాతం వరకు ఓటింగ్ నమోదు అయినట్లు తెలిపారు.



### కాంటాలను తనిఖీ చేసిన తూనికాలు కొలతల శాఖ అధికారులు

**సూర్య- భిక్కనూరు**

మండలంలోని రేషన్ డీలర్ల కాంటాలను బుధవారం తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఈ మేరకు దోమకొండ మండల కేంద్రంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద రేషన్ డీలర్ల యొక్క కంటాలను అధికారులు తనిఖీ చేసి వాటికి శాఖ పరమైన సీల్ వేసి రేషన్ డీలర్లకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు రేషన్ డీలర్లకు పలు సూచనలు జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు చంద్రం, రేషన్ డీలర్లు సామల భరత్ కుమార్, నర్సింగ్ రావు, కర్నాల శ్రీనివాస్,మల్లేశం, జగదీశ్వర్ మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు ఉన్నారు.

## గెలిచిన సర్పంచ్ ను సన్మానించిన భారాసా నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మోడేగాం గ్రామ సర్పంచిగా బారాస బలపరిచిన అభ్యర్థి గౌడెల్లి గంగాధర్ గెలుపొందడంతో బారాస మండల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు మండలంలోని మోడేగాం గ్రామంలోపోరాడి గెలిచిన గంగాధర్ ఉమ్మడి సదాశినగరం మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు అభినందించారు. బారాస నాయకులు శాలువతో సన్మానించారు. మోడేగాం గ్రామ సమస్యలను అనునిత్యం ప్రజలతో మమేకమై పరిష్కార మార్గం కనుగొనాలని సూచించారు ప్రజలు నీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం మీరు పోరాడితేనే అటు పార్టీకి ఇటు మీకువ్యక్తిగతంగా ప్రజల్లో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు.వచ్చేది మన ప్రభుత్వమేనని గ్రామ ప్రజలు ఆశించిన విధంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ ఎంపీపీ అనసూయ రమేష్ సదాశినగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు పద్మాజివాడి భాస్కరరావు బుచ్చిరెడ్డి వడ్డేపల్లి మల్లయ్య కిషన్ రావు బలవంతరావు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్స్ డే ... జిల్లా సమావేశం.

**సూర్య కామారెడ్డి టౌన్**

పెన్షన్స్ డే సందర్భంగా %యూ+=జూూ% కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీ నిట్టు విట్టల్ రావు గారి అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా %ఋూ% కామారెడ్డి జిల్లా వెంకటేశ్వరరావు గారు అతిథిగా %ాదీ×% చీఫ్ మేనేజర్ శ్రీ విద్యాసాగర్ గారు హాజరైనారు. ఈ సమావేశమునకు అధ్యక్షుడైన శ్రీ నిట్టు విట్టల్ రావు గారు మాట్లాడుతూ నకారా వేసిన సుప్రీంకోర్టు పిటిషన్ గురించి వివరించారు. క్రీడలో పాల్గొన్న ప్రథమ, ద్వితీయ బహుమతులను డి టి ఓ గారు, ఎస్బిహెచ్ చీఫ్ మేనేజర్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. గేమ్స్ కన్వీనర్ గా అర్జున్ రావు, కో కన్వీనర్ గా రామస్వామి క్రీడలను నిర్వహించిరి. డి టి ఓ గారు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ గారు సమావేశం ఉద్దేశించి మాట్లాడినారు. ఈ సమావేశంలో ఎస్ టి ఓ సాయి రెడ్డి కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ పివి నరసింహం కామారెడ్డి జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ సలావుద్దీన్ కామారెడ్డి యూనిట్ ప్రధాన కార్యదర్శి మహమూద్ కామారెడ్డి యూనిట్ ఫైనాన్స్ సెక్రటరీ ఆర్ మనోహర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ రాములు గారు కామారెడ్డి యూనిట్ వైస్ ప్రెసిడెంట్ పాత సత్యం గారు వీరితో పాటు కామారెడ్డి జిల్లా యూనిట్ కార్యవర్గం మరియు కామారెడ్డి కార్యవర్గం మరియు పెన్షనర్స్ అందరూ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రముఖ న్యాయవాది సతీష్

### - హుటాహుటిన హైదరాబాద్ కు తరలింపు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది సతీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి బుధవారం సాయంత్రం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంతో గోపాల్పేట్ వైపుకు ప్రయాణిస్తుండగా ధర్మారెడ్డి గ్రామ శివారు వద్ద ఒక్కసారిగా కారు ఢీకొనడంతో న్యాయవాది సతీష్ ద్విచక్ర వాహనం నుండి కింద పడిపోయారు ప్రమాదాన్ని గమనించిన కారు వాహనదారుడు హుటాహుటిన తన వాహనంలో ఎల్లారెడ్డి లో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి పట్టణ బారాస అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి న్యాయవాది సతీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు....

## వేల్పూర్ మండల స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో విజేతలు వీరే

**సూర్య వేల్పూర్**





వేల్పూర్ మండలంలోని స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలలో నాలుగు గ్రామాలు ఏకగ్రీవం కాగా మిగతా 14 గ్రామాలలో గెలిచిన విజేతల వివరాలు కింది విధంగా ఉన్నాయి. పోచంపల్లి గ్రామంలో ప్రత్యర్థి బండి లక్ష్మిపై సాతాల వనిత 96 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కుకునూరు గ్రామంలో ప్రత్యర్థి అమూల్య పై లతీషారెడ్డి 221 లో తేడాతో గెలుపొందారు. కోమన్ పల్లి గ్రామంలో ప్రత్యర్థి ర్యాడా నరసయ్య పై రాజేందర్ 252 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సాహెబ్పేట్ గ్రామంలో ప్రత్యర్థి ఖైరీ సుధాకర్ గౌడ్ పై సుమలత విజయం సాధించారు. అమీనాపూర్ గ్రామంలో ప్రత్యర్థి పాతాళ అరుణ పై గుండం సౌందర్య విజయం సాధించారు. వాడి గ్రామంలో ప్రత్యర్థి శిరీష రాజశేఖర్ పై గోలి రమ్య గెలుపొందారు. లక్కోరా గ్రామంలో ప్రత్యర్థి సిరిపురం నర్సుబాయ్ పై అపర్ణ రాజు గెలుపొందారు. రామన్నపేట గ్రామంలో అభ్యర్థి చిన్నయ్య పై బేల్దారి నవీన్ 900 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పచ్చల నడుకుడ గ్రామంలో గుడాల మోహన్ ప్రత్యర్థి పై కొల్లి నరసయ్య తెలుపొందారు వెంకటాపూర్ గ్రామంలో లలిత మహేష్ పై అవస్థల నరేందర్ గెలుపొందారు వేల్పూర్ లోని ప్రత్యర్థి మొండి రవి పై మొండి అశోక్ విజయం సాధించారు అక్లూరు లో జిన్నా జనార్ధన్ గెలుపొందారు.







## ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు

### - తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## గెలుపొందిన సర్పంచి పై దాడి

**సూర్య వేల్పూర్**

మండలం రామన్నపేట గ్రామంలోని నూతనంగా గెలుపొందిన సర్పంచ్ బేల్దారి నవీన్ పై ఒక వర్గం వారు దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నుకునే విషయంలో తగాదా జరగడం వల్ల సర్పంచ్ జోక్యం చేసుకొని శాంతియుతంగా జరుపుకోవాలని సూచించగా అలాగే వేరే వర్గం వారికి ఉపసర్పంచ్ ఇవ్వాలని సర్పంచ్ తెలపడంతో మరో వర్గం వారు సర్పంచ్ పై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగెల ప్రయత్నం చేసినట్టు సమాచారం.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వాహనంలో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### - మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నిజాం సాగర్ - మాగి మధ్యలో జరిగిన ఆటో, బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మానవత్వంతో స్పందించి వాహనంలో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు వివిధ మండలాల్లో కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద కోడ్పగల్లో ఓటు వేసి తిరిగి వస్తున్న సమయంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది.

# హుజురాబాద్ మండల సర్పంచులు వీరే



**సూర్య, హుజురాబాద్**

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల్లో హుజురాబాద్ మండలంలో విజయం సాధించిన సర్పంచులు వీరే. అంబేద్కర్ నగర్ సర్పంచ్ గా ఇమ్మడి దయాకర్ (కాంగ్రెస్), బొత్తలపల్లి సర్పంచ్ గా భాషబోయిన శ్రీనివాస్(స్వతంత్ర), చెల్పూర్ సర్పంచ్ గా వంతడుపుల కస్తూరి (కాంగ్రెస్), చిన్న పాపయ్యపల్లి సర్పంచ్ గా చల్లూరి చిరంజీవి (స్వతంత్ర), ధర్మరాజు పల్లి సర్పంచ్ గా కందాల శ్రీలత (బిఆర్ఎస్), జూపాక సర్పంచ్ గా తాళ్లపల్లి స్వప్న (బిఆర్ఎస్), కందుగుల సర్పంచ్ గా ముప్పు మహేష్ (బిజెపి), కనుకుల గిద్ద సర్పంచ్ గా ములుగు సంధ్యారాణి (స్వతంత్ర), కాట్రపల్లి సర్పంచ్ గా పెరుమాళ్ళ హైమ(స్వతంత్ర), మాందాడి పల్లి సర్పంచ్ గా వేల్పుల విజయ (కాంగ్రెస్), పెద్ద పాపయ్యపల్లి సర్పంచ్ గా కత్తుల రాజు (స్వతంత్ర), పోతిరెడ్డి పేట సర్పంచ్ గా మంతెన సుమలత (బిజెపి), రాజపల్లి సర్పంచ్ గా కట్కూరి మల్లారెడ్డి (బిఆర్ఎస్), రాంపూర్ సర్పంచ్ గా ముషం సంగీత (కాంగ్రెస్), రంగాపూర్ సర్పంచ్ గా కుంట అరుణ (బిఆర్ఎస్), శాలపల్లి - ఇందిరానగర్ సర్పంచ్ గా కొడిగూటి ప్రవీణ్ (స్వతంత్ర), సింగపూర్ గ్రామ సర్పంచ్ గా కలువల సంపత్ (కాంగ్రెస్), సిర్సపల్లి సర్పంచ్ గా పోల్సాని రామారావు (బిఆర్ఎస్) తుమ్మనపల్లి సర్పంచ్ గా అన్నాడి మాధవి (స్వతంత్ర), వెంకట్రావుపల్లి సర్పంచ్ గా పత్తి అనిత (కాంగ్రెస్) లు విజయం సాధించారు.

# కమ్మర్ పల్లి మండల సర్పంచులు వీరే

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం లోని 14 గ్రామ పంచాయతీలలో మూడో విడతలో భాగంగా జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు బుధవారం ఎన్నికయ్యారు.కమ్మర్ పల్లి సర్పంచ్ అభ్యర్థిని సర్పంచ్ అభ్యర్థిని కొత్తపల్లి హారిక అశోక్ ( బి ఆర్ ఎస్ ), రాజరాజేశ్వరి నగర్ సర్పంచ్ అభ్యర్థిని తైదా సుశీల సాయన్న ( బిఆర్ ఎస్ ),ఇనాయత్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిని బాణవత్ లలిత రాములు ( కాంగ్రెస్ ),ఉప్లూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎనుగందుల శైలేందర్ ( స్వతంత్ర అభ్యర్థి ),నాగపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంపదండి అశోక్ ( కాంగ్రెస్ ),కొత్తచెరువు తాండ సర్పంచ్ అభ్యర్థి లకావత్ సంతోష్ ( కాంగ్రెస్ ), నర్సాపూర్ సర్పంచ్ అభ్యర్థిని బుస్సాపురం సంధ్య రాజశేఖర్ ( బి ఆర్ ఎస్ ),కోనాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రిక్కల అరుణ్ రెడ్డి ( బిఆర్ఎస్ ),కోన సముందర్ సర్పంచ్ అభ్యర్థి బెజ్జారం రాకేష్ ( బి ఆర్ ఎస్ ),హాస కొత్తూర్ సర్పంచ్ అభ్యర్థి రేవతి గంగాధర్ ( కాంగ్రెస్ ),చౌట్ పల్లి సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ మహబూబ్ ( బి ఆర్ ఎస్ ),అమీర్ నగర్ సర్పంచ్ అభ్యర్థిని ఊరే నీలవేణి దశరథ్ ( స్వతంత్ర అభ్యర్థిని ), బషీరాబాద్ సర్పంచ్ అభ్యర్థిని బైకన్ జమున మహేష్ ( బి ఆర్ ఎస్ ),డిసి తాండా గుగ్లావత్ మంజుల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.మండలంలో 13 గ్రామ పంచాయతీల సర్పంచులు భారీ మెజారిటీతో గెలుపొందారు.

# సుల్తానాబాద్ మండలంలో కాంగ్రెస్ జోరు..

## - మెజార్టీ సర్పంచ్‌లు గెలుపు

**సూర్య- సుల్తానాబాద్**

చివరి విడత పంచాయతీ ఎన్నికలలో సుల్తానాబాద్ మండలంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నారు. మండలం లోని సాంబయ్యపల్లె - గుడికందుల భాగ్యలక్ష్మి ( కాంగ్రెస్)
చిన్నబొంకూర్- అబ్బోజు కవిత (కాంగ్రెస్)
నర్సయ్యపల్లి- జూపల్లి తిరుమల్ రావు (కాంగ్రెస్)
అల్లీపూర్- కోదాటి సాయి కిరణ్ (కాంగ్రెస్)
కందునూరిపల్లి- చొప్పరి శైలజ అంజయ్య (బిఆర్ఎస్)
భూపతిపూర్- పోచంపల్లి చిన్నయ్య (కాంగ్రెస్)
కనుకుల.- కర్రె కవిత కుమార్ (బిఆర్ఎస్)
కొదురుపాక- ఉత్తమ కుమారి (బిఆర్ఎస్)
నారాయణపూర్ - గొడుగుల సతీష్ (బిఆర్ఎస్)
దుబ్బపల్లి - మెంతల శోభ (బిఆర్ఎస్)
మంచిరామి - ఉప్పు లక్ష్మీ (బిఆర్ఎస్)
మియ్యాపూర్- మ్యాకల పోచాలు(కాంగ్రెస్)
కదంబపూర్ - కర్రే గట్టయ్య (బిఆర్ఎస్)
గరెపల్లి - వీరగొని రమేష్ గౌడ్ (కాంగ్రెస్)
ఐత్ రాజ్ పల్లి - దీకొండ భూమేశ్ (బిఆర్ఎస్)
తొగర్రాయి - చిలక స్రవంతి సతీష్ (కాంగ్రెస్)
సుద్దాల- ఒజ్జ సంపత్ (బిఆర్ఎస్)
గట్టేపల్లి- గుండేటి దేవేందర్ (కాంగ్రెస్)
రేగడి మద్దిగుంట - బోయిని లావణ్య శ్రీనివాస్ (టిఆర్ఎస్)
చిన్నకల్వల - ఏరుకొండ స్రవంతి రమేష్ గౌడ్ ( కాంగ్రెస్)
దేవునిపల్లి- అట్ల కుమారస్వామి
బొంతకుంట పల్లి- పోలాడి శ్రీ రంగారావు (కాంగ్రెస్)
గొల్లపల్లి- కొత్తూరి స్వరూప (కాంగ్రెస్)
నారాయణ రావు పల్లి- ఎర్రం రాజిరెడ్డి (కాంగ్రెస్)



నీరుకుల్ల - కాంపల్లి సతీష్ (కాంగ్రెస్)
రామునిపల్లి- సుబ్బని అనసూయ లు గెలుపొందారు. గెలుపొందిన సర్పంచ్ అభిమానులు బాబా సంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. గ్రామ ప్రజలు ఆయా సర్పంచ్ లను శాలువాలతో సత్కరించారు . ఈ సందర్భంగా తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గెలుపొందిన సర్పంచ్ లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాభివృద్ధి కి పాటుపడతామని కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ లు తెలిపారు.

# మూడో విడత పంచాయతీ పోరు

## - కుటుంబ సమేతంగా ఓటు వేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

రాష్ట్రంలో జరుగుతున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ శాసనసభ సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి తన ఓటు హక్కును తన స్వగ్రామమైన వీణవంకలో వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి మీడి యాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటి దని, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోనే నిజమైన అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కౌశిక్ రెడ్డి విమర్శించారు. గ్రామాల్లో ప్రగతి చక్రం మళ్ళీ తిరగాలంటే, అభివృద్ధి పనులు జరగాలంటే బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గడిచిన రెండు విడతల్లోనూ బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గణనీయమైన సంఖ్యలో సర్పంచులుగా విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ మూడో విడతలో కూడా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు..

**సూర్య రామడుగు**

రాముడు మండలం గుండి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో బుధవారం బాల్యవివాహాలపై ముక్తి భారత్ పై అవగాహన సదస్సును ఐసిడిఎస్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సఖి అడ్మిన్ లక్ష్మీ హాజరై విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలు 18 ఏళ్లు అబ్బాయిలు 21 ఏండ్లు నిండిన తర్వాత పెళ్లి చేసుకోవాలని అన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ను బుధవారం సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయం ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కు సేవ చేస్తూ మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఉయ్యాల కుమారస్వామి, చారి, ఎన్ శ్రీనివాస్ రావు, గడం తిరుపతి యాదవ్, ఎలాంకి రామారావు, సత్రం సమ్మయ్య, మేకల మారుతి యాదవ్, ప్రేమ్ కుమార్,టి ప్రవీణ్ రెడ్డి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

## - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**సూర్య ఓదెల**

పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, భద్రత ఏర్పాట్లు పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి.మూడవ విడత గ్రామపంచా యతీ ఎన్నికలు జరుగుతున్న పోత్కపల్లి, మడక. ఓదెల, కొలనూర్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిసు _న్న అధికారులకు, సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల భద్రత పరమైన పలు సూచనలు చేశారు. మూడవ విడత గ్రామపంచా యతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్మటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.



# ఎన్నికల విధుల్లో క్రమశిక్షణతో సేవలు

## - విద్యార్థులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీస్ శాఖకు సహకరించిన NCC విద్యార్థులు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం విధులకు హాజరైన NCC విద్యార్థులు క్యూలైన్ను సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందించినందుకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. ఎన్నికల విధుల్లో వారు ప్రదర్శించిన క్రమశిక్షణ, బాధ్యతాభావం ప్రశంసనీయమని తెలిపారు. యూనిఫామ్ ధరించడం గౌరవంతో పాటు గొప్ప బాధ్యతను సూచిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ NCC విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్నికల డ్యూటీ అనుభవం గురించి అడగగా, వారు "చాలా బాధ్యతతో విధులు నిర్వహించాము సార్. ఈ ఎన్నికల డ్యూటీ మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. భవిష్యత్తుకు ఉపయోగపడే గొప్ప అనుభవం లభించింది. ధన్యవాదాలు సార్" అని తెలిపారు.అలాగే, వృద్ధులు మరియు దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి తిరిగి తీసుకురావడంలో NCC విద్యార్థులు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు.

# అదుపుతప్పి బైక్ పైనుంచి పడి ఒకరు మృతి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ద్విచక్ర వాహనం అదుపుతప్పి బైక్ పై నుంచి పడి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కాగా పెద్దపెల్లికి తరలించారు. మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వినయ్ తాడిచర్ల మండలం పెద్ద తూ0డ్ల కు చెందిన మండలంలోని గంగారం గ్రామ శివారులో అతివేగంగా బైకు నడపడం వలన బైకు అదుపుతప్పి ఇద్దరు పడిపోయారు. గాయాలైన వినయ్, బబ్లు కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు. బబ్లు 28 ఆసుపత్రిలో మృతి చెందగా తీవ్ర గాయాలైన వినయ్ ని మెరుగైన వైద్యం కోసం పెద్ద పెల్లికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్ జెడ్పీహెచ్ఎస్, పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూర్ జెటడ్ పి హెచ్ ఎస్ పోలింగ్ కేంద్రం తనిఖీ చేశారు.